## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్ఓ



మునగాల : మాధవరం హెల్త్ సబ్‌సెంటర్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

అనంతగిరి, సెప్టెంబర్ 11: వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఓ కోటాచలం అన్నారు. అనంతగిరి పీహెచ్‌సీ పరిధిలోని కృష్ణాపురం, గోండ్రియాల, చిమిర్యాల గ్రామాల్లో బుధవారం సందర్శించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్, మండల వైద్యాధికారి రంజిత్‌రెడ్డి, వైద్య సిబ్బంది మధుబాబు పాల్గొన్నారు.

### హెల్త్ సబ్‌సెంటర్‌లో డీఎంహెచ్ఓ తనిఖీ

మునగాల : మండలంలోని రేపాల పీహెచ్‌సీ పరిధిలోని మాధవరం సబ్ సెంటర్‌ను డీఎంహెచ్ఓ కోటాచలం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సీసీ రవితేజ, ఆరోగ్య విస్తారణాధికారి బి.భాస్కర్‌రాజు, లింగం రామకృష్ణ, లింగయ్య, ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత, రమణ, లక్ష్మి పాల్గొన్నారు.

### వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : సీహెచ్ఓ

నూతనకల్ : ప్రజలు రోగాల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్ఓ చరణ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని టీక్యాతండా గ్రామంలో బుధవారం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మాణిక్యమ్మ, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, వనిత, రజిత, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.

## సామాన్యులకు ఇసుక అందేలా చూడాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, సెప్టెంబర్ 11 : నియోజకవర్గంలో సామాన్యులకు ఇసుక అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న వాగుల్లో నుంచి పిడికెడు ఇసుకను కూడా తీయబోమని ఎన్నికల సమయంలో అబద్ధపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక వందలాది లారీల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి భవన నిర్మాణాలకు ప్రభుత్వ అనుమతితో ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, గోపగాని శ్రీను పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, సెప్టెంబర్ 11 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అనసూయ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి : ఏపీఎం



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం కరుణాకర్

నూతనకల్, సెప్టెంబర్ 11 : బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని సెర్ప్ ఏపీఎం కరుణాకర్ అన్నారు. మండల పరిధిలోని బిక్కుమళ్ల గ్రామంలో బుధవారం మహిళా సంఘాలకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో సీసీ ముత్తయ్య, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు - హుజూర్‌నగర్ నందు**

O.S.No.354/2024

మధ్యన : 1). వేముల వికాస్ రెడ్డి, 2). వేముల నిషిత

(No 1 & 2 are being minor represented by their Patenal Grand Mother Guardian Vemula Savitramma) Plantiff No.1 here in...

వాదులు

మరియు

ఎవరికి సంబంధిస్తే వారికి ( To Whomsoever it may Concern)

ప్రతివాదులు...

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన వాదులు తమను చనిపోయిన 1). వేముల రాధ భర్త :నర్సింహారెడ్డి,, వృత్తి :గృహిణి, 2). వేముల నర్సింహారెడ్డి తండ్రి : సైదిరెడ్డి, వృత్తి : వ్యవసాయం, వీరి యొక్క స్థిర, చర ఆస్తులు బ్యాంక్‌ల వద్ద వున్న నగదు మరియు ఇతర న్యాయబద్ధముగా సంక్రమించు ఆస్తులను లీగల్ హియర్స్‌గా డిక్లేర్ చేయమని పైన తెలిపిన కోర్ట్ నందు పైన తెలిపిన వాదులు డిక్లరేషన్ ఆఫ్ లీగల్ స్టేటస్ దావా దాఖలు చేసి వున్నారు.

కావున పైన తెలిపిన లేటు(చనిపోయిన) 1). వేముల రాధ 2). వేముల నరింహారెడ్డి పై గాని వ్యక్తి మరియు ఆస్తులు పైన యేవ్వరికైనా ఎట్టి క్లైములు, అభ్యంతరములు, ఆక్షేపణలు గాని వున్న యెడల పైన తెలిపిన గౌరవ కోర్ట్ వారి ఎదుట 17/09/2024 ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా కాని హాజర్ అయి మీ యొక్క అభ్యంతరములు తెలుపువలెను. లేనిచో పరోక్షముగా పైన తెలిపిన దావా ప్రతిభ/యోగ్యత మీద ఆదారపడి తీర్మానించబడును.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

స్థలము : హుజుర్‌నగర్
తేది :

B.NAGESWARAO
(NAGESH RATHOD)
Advocate
Huzurnagar, Suryapet Dist

## నిబద్ధతతోనే గుర్తింపు : విజయ్ నాయక్

నడిగూడెం, సెప్టెంబర్ 11 : నిబద్ధత, అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులు ఎల్లప్పుడూ గుర్తింపు పొందుతారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ్‌నాయక్ అన్నారు. కళాశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బదిలీపై వెళ్లిన అధ్యాపకులు ఆర్.పిచ్చిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శాంతయ్య, ఉప్పలయ్య, అన్వేశ్, రజియ, చారీని సన్మానించారు. కళాశాలకు నూతనంగా విచ్చేసిన ప్రిన్సిపాల్, లెక్చరర్ డాక్టర్ జానిపాష, జూనియర్ అసిస్టెంట్ సుజాత, నాగరాజు, జ్యోతిలక్ష్మికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, కృష్ణ, మహేశ్, ఈశ్వర్, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్, ఉపేందర్, పాల్గొన్నారు.

### విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మృతి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 11 : విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య(66) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. లక్ష్మీనర్సయ్య మృతికి సంఘం నాయకులు నివాళులర్పించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**PLOT FOR SALE**
★Hyd. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూరులో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు ఫర్ సేల్... మీ పిల్లల బంగారు భవిష్యత్తు... శ్రీశైలం హైవే. Cont: 8008091512.
NT-332647

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా) చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

## రహదారులపై జాగ్రత్తలు పాటించాలి

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్
- ఎన్‌హెచ్ 65పై బ్లాక్ స్పాట్స్ గుర్తింపు



65వ నంబర్ జాతీయ రహదారిపై టేకుమట్ల వద్ద బ్లాక్ స్పాట్స్ పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 11 : ప్రయాణ సమయంలో వాహనదారులు రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. మండల పరిధిలోని టేకుమట్ల, రాయన్‌గూడెం వద్ద ఎన్‌హెచ్ 65పై యూటర్న్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాల బ్లాక్ స్పాట్స్‌ను ఏఎస్పీ జనార్దన్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, వెనక వచ్చే, ముందు వెళ్లే వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలన్నారు. తరచూ జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలపై చర్చించి నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలను నివారించాలని పోలీస్ అధికారులకు సూచించారు. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపొద్దని, రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతీయ రహదారుల సంస్థ, కాంట్రాక్టర్ల సంస్థ అధికారులతో కలిసి లోపాల సవరణపై దృష్టి పెట్టాలని, ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ రవి, సీఐ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ నరిసింహ, ఎస్ఐ బాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి : బీఆర్ఎస్



పాలకవీడులో ఇసుక మేటలు వేసిన పంట పొలాలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ యువజన నాయకుడు సతీశ్, మండల నాయకులు

పాలకవీడు, సెప్టెంబర్ 11 : వరదతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. మండల కేంద్రంలో నష్టపోయిన పొలాలను బుధవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వరదతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, పొలాల్లో ఇసుక మేట వేసి సేద్యానికి వీల్లేకుండా మారాయన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు దెబ్బతిన్నాయన్నారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.15,000 పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మంద నాగయ్య, కరణాకర్, పున్నయ్య, దాసు, నవీన్, రాము పాల్గొన్నారు.

### రైతులకు పరిహారం చెల్లించాలి : డేవిడ్ కుమార్

తుంగతుర్తి : వరదలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎకరానికి రూ.30వేలు, చనిపోయిన పశువులకు రూ.75వేలు, గొర్లు, మేకలకు రూ.10వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, సైదులు, నాగయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, తడకమళ్ల సంజీవ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ



మాట్లాడుతున్న సీఐ శ్రీను నాయక్

తుంగతుర్తి, సెప్టెంబర్ 11 : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థులకు గంజాయి, సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. టీసేఫ్ యాప్ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, ఉపాధ్యాయులు సహదేవ్, షీటీమ్ కళాజాత బృందం పాల్గొన్నారు.

## బేతవోలు రోడ్డులో రాకపోకలకు ఇబ్బందులు



బేతవోలు చెరువు తూము నుంచి రోడ్డుపైకి వస్తున్న వరద

చిలుకూరు, సెప్టెంబర్ 11 : మండలంలోని బేతవోలు రోడ్డులో గల వీర్లదేవి చెరువు సమీపంలోని సుబ్బోరిగూడెం వద్ద గల తూము నుంచి నీళ్లు రోడ్డు పైకి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద ఉధృతికి రోడ్డు కొట్టుకుపోయి, పెద్ద గుంతలు పడ్డాయి. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటేనే వాహనాదారులు భయపడుతున్నారు. నీళ్లలో గుంతలు గమనించక చాలా మంది కింద పడి గాయాలపాలయ్యారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని వాహనాదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.


## వరద బాధితులకు బియ్యం పంపిణీ



వరద బాధితులకు బియ్యం అందిస్తున్న సురేశ్‌నాయుడు

కోదాడ రూరల్, సెప్టెంబర్11 : మండల పరిధిలోని కూచిపూడి వరద బాధితులకు ఈవీ రెడ్డి కళాశాలకు చెందిన పూర్వ బీఎస్సీ విద్యార్థులు, మిత్రమండలి, వెల్ విషర్స్ సహకారంతో కుటుంబానికి 25కేజీల బియ్యం చొప్పున 200 కుటుంబాలకు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్ నాయుడు, శెట్టి చంద్రయ్య, వెంకటనారాయణ, రమేశ్, ముత్యం, సతీశ్, వెంకట్, పెరుమాళ్లు, మట్టయ్య, నాగేంద్రబాబు, కరీం, గోపి, భువన, దేవయ్య, వరద బాధితులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఐ ఎదుట లారీ ఓనర్ల దీక్ష



ఎఫ్‌సీఐ గోదామ్ ఎదుట నిరాహార దీక్ష చేస్తున్న లారీ డ్రైవర్లు, ఓనర్లు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 11 : పత్తి బేళ్ల రవాణాలో స్థానిక లారీ ఓనర్లు, డ్రైవర్లకు అవకాశం ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల వాహనాలను ప్రోత్సహించడాన్ని నిరసిస్తూ పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎఫ్‌సీఐ గోదామ్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. సీసీఐ మేనేజర్ ఇటీవల మారడంతో నాలుగు నెలలుగా స్థానిక లారీలను కాదని ఇతర రాష్ట్రాలకు చెందిన లారీల్లో లోడ్ చేస్తూ తమ పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమలో గుండు సురేశ్, పిన్ని శ్రీనివాస్‌నాయుడు, నర్సింహ, రాచకొండ రాములు, ఎల్లూరి రాంబాబు, బషీర్, వేల్పుల రమేశ్, విజయ్ ఉన్నారు.

## కబడ్డీకి తోడ్పాటు అందించాలి : భూలోకరావు

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 11 : రాష్ట్ర ప్రభుత్వం కబడ్డీ క్రీడకు తోడ్పాటు అందించాలని ఆ సంఘం జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ రామినేని భూలోకరావు కోరారు. జనగాం క్రాస్ రోడ్డు వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. ప్రోకబడ్డీ నిర్వహణతో ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కబడ్డీకి ఆదరణ పెరిగిందని, అందులో భాగంగా జిల్లాలో మెరుగైన క్రీడాకారులను గుర్తించి ప్రోకబడ్డీకి అర్హత సాధించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ప్రభాకర్ రెడ్డి, మహబూబ్ జాని, రమేశ్, మధు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య

కోదాడ రూరల్, సెప్టెంబర్ 11 : బంధువు లైంగిక వేధింపులు తాళలేక మండలంలోని బండ లక్ష్మీపురం గ్రామంలో బుధవారం ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సంపెంగి రమణ(19)కు, లక్ష్మీపురం కాలనీకి చెందిన గోపితో ఏడాది క్రితం వివాహం జరిగింది. వీరి సమీప బంధువైన వీరబాబు రమణను తరచూ లైంగిక వేధింపులకు గురి చేస్తుండగా పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టినా తీరు మారలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రమణ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలుకల మందు పేస్టు తిని ఆత్మహత్యా యత్నం చేసింది. అపస్మారక స్థితికి చేరుకున్న రమణను కుటుంబ సభ్యులు గుర్తించి చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## లారీ పై నుంచి పడి క్లీనర్ మృతి

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 11: పట్టణంలో బుధవారం లారీపై నుంచి జారి పడి క్లీనర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్.ఎస్ మండలం దుబ్బతండాకు చెందిన జాటోత్ నెహ్రు (37) తన తమ్ముడు శంకర్ నడుపుతున్న లారీకి క్లీనర్‌గా పనిచేస్తుంటాడు. హైదరబాద్ నుంచి లోడ్‌తో మేళ్లచెర్వులోని ఓ సిమెంట్ పరిశ్రమకు వెళ్తుండగా హుజూర్‌నగర్ పరిధిలోని రామస్వామి గుట్ట వద్దకు రాగానే రన్నింగ్‌లో ఉన్న లారీ డోర్ వేస్తున్న క్రమంలో అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో తలపై నుంచి లారీ టైర్లు పోవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి హనుమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు.

## వాహనాల తనిఖీల్లో పట్టుబడిన దొంగలు

మోతె, సెప్టెంబర్ 11 : మండల పరిధిలోని సింగరేణి టోల్ ప్లాజా వద్ద బుధవారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్‌పై అనుమానస్పదంగా ఉన్న ఇద్దరిని విచారించగా దొంగలని తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట పట్టణంలోని చంద్రన్నకుంటకు చెందిన బండ్ల వీరేశ్, స్నేహానగర్‌కు చెందిన భూతరాజు నాగరాజు పల్సర్ బైక్‌పై గొర్రె పొట్టేలును తీసుకొని ఖమ్మం వైపునకు వెళ్తుండగా పోలీసులు ఆపి విచార చేపట్టారు. అనుమానాస్పదంగా సమాధానాలు చెబుతుండడంతో లోతుగా విచారణ చేయగా బైక్, గొర్రె పొట్టేలును దొంగలించినట్లు ఒప్పుకున్నారు. కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి రెండు బైకులు, ఒక గొర్రె పొట్టేలు, రెండు పిల్లలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరు పెన్‌పహాడ్ గ్రామంలో ఓ బైక్, ఖమ్మం త్రిటౌన్ పరిధిలో మరో బైక్, సూర్యాపేట మండలం విభలపురం పరిధిలో గొర్రె పొట్టేలు, పిల్లలమర్రి పరిధిలో రెండు గొర్రె పిల్లలను దొంగిలించినట్లు తెలిసింది. దీంతో పాటు సూర్యాపేట, రూరల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బ్యాటరీల దొంగతనం, గంజాయి కేసుల్లో నేరస్తులుగా ఉన్నట్లు ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపారు.

## గ్రామాల్లో విద్యుత్ లైన్ పనులు ప్రారంభం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 11 : వరదలకు కూలిన ట్రాన్స్‌ఫార్మర్లు, విరిగిన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి రైతులకు త్రిఫేస్ విద్యుత్‌ను అందించేందకు మండల వ్యాప్తంగా బుధవారం పనులు ప్రారంభించారు. తొగర్రాయి, కూచిపూడి గ్రామాల మధ్య అంతర్‌గంగా వాగు సమీపంలో త్రిఫేస్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు.



తొగర్రాయి శివారులో త్రిఫేస్ విద్యుత్ లైన్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న అధికారులు

## నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ



సూర్యాపేటలోని 9వ వార్డులో అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, శ్రీనివాస్ దంపతులు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 11 : గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. స్థానిక 9వ వార్డులో గణేశ్ మండపాల వద్ద బుధవారం ఆమె ప్రత్యేక పూజలు చేసి అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 16న జరిగే నిమజ్జనోత్సవానికి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గుండగాని నాగభూషణం, జానకమ్మ, బాలెంల సాయికుమార్, వేర్పుల మహేశ్‌కుమార్, నయూమ్, బండ మీది ఉదయ్, వేర్పుల క్రాంతికుమార్, కర్నే ప్రసాద్, మామిడి కార్తీక్, దుర్గం శ్రవణ్, షేక్ నిహాల్, వేర్పుల శేఖర్, ఉపేందర్ పాల్గొన్నారు.

### అన్నదానం

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో, మిర్యాలగూడ రోడ్డులో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహాల వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బచ్చకూరి ప్రకాశ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : పట్టణంలోని 45వ వార్డు, 19వ వార్డులో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాల వద్ద 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, డాక్టర్ శ్రీరామ్‌కుమార్, సునీల్‌కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విగ్రహాదాతలు కన్న సాయికుమార్ స్వాతి, ఉషారాణి, ముఖేశ్, వేణు, సాహన్, రాజేశ్, రాజు, పరిపూర్ణచారి ఉన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో గణేశ్ మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలకు కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, గాయత్రి భాస్కర్, ఫణికుమారి, త్రివేణి పాల్గొన్నారు.

## నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు : ఆర్డీఓ



మఠంపల్లి : నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

మఠంపల్లి, సెప్టెంబర్ 11 : గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని ఆంధ్ర–తెలంగాణ మధ్య కృష్ణానదిపై గల లక్ష్మీనరసింహ బ్రిడ్జిపై నిర్వహిస్తున్న నిమజ్జన ఏర్పాట్లను బుధవారం తాసీల్దార్ మంగా రాథోడ్‌తో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ మట్టపల్లి కృష్ణానదికి సూర్యాపేట, నల్లగొండ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున విగ్రహాలు రానున్నందున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాలు, గజ ఈతగాళ్లు, మర బోట్లను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ హరిసింగ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులున్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐ చరమందరాజు, ఎస్ఐ రవీందర్ నాయక్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 11 : ప్రశాంతమైన వాతావరణంలో గణేశ్ నిమజ్జనం నిర్వహించుకోవాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిల్లేపల్లి మూసీనది వద్ద నిమజ్జన స్థలాన్ని బుధవారం రాత్రి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మూసీ నదిపై ఉన్న చిన్నవంతెనపై విద్యుత్ దీపాలను అమర్చాలని, బారికేడ్లు ఏర్పాటు చేసి వంతెనపైకి వాహనాలను ఒక్కొక్కటిగా పంపాలని సిబ్బందికి సూచించారు. లారీలు, డీసీఎంలలో వచ్చే పెద్ద విగ్రహాలను వాడపల్లి, మహంకాళిగూడెంలోని కృష్ణానది వద్దకు పంపాలన్నారు. ఆయన వెంట హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, సిబ్బంది ఉన్నారు.

### డీజేలకు అనుమతి లేదు : ఎస్ఐ

అర్వపల్లి : గణేశ్ నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రాంకోటి అన్నారు. బుధవారం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. శోభాయాత్రల్లో డీజేలకు అనుమతి లేదన్నారు.

## బేతవోలు పీఏసీఎస్ సీఈఓ, క్యాషియర్ సస్పెన్షన్



అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి

చిలుకూరు, సెప్టెంబర్ 11 : మండలంలోని బేతవోలు ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు రుణాల మంజూరు పై జరిగిన అవినీతిలో భాగంగా పీఏసీఎస్ సీఈఓ, క్యాషియర్‌ను సస్పెండ్ చేస్తూ బుధవారం సంఘం సభ్యులు తీర్మానం చేశారు. 2021లో రైతులకు రుణాల మంజూరుపై మంగళవారం రికార్డులు తనిఖీ చేశారు. జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన షేక్ మహ్మద్ షరీఫ్(హుస్సేన్), షేక్ బాషామియా, షేక్ రుక్మొద్దీన్‌తో పాటు పోలేనిగూడెం గ్రామానికి చెందిన రైతుల పేర్లతో ఒక్కొక్కరి పేరు మీద రూ.99వేలు స్వాహా చేసినట్లుగా విచారణలో తేలింది. ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ చేయాల్సి ఉందని బ్యాంక్ అధికారులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని, ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్, అధికారులు మండల సంఘం చైర్మన్‌ను ఆదేశించారు.

### సభ్యుల తీర్మానం

సంఘంలో అవినీతికి పాల్పడినట్లుగా రుజువు కావడంతో సంఘం సీఈ పాష, 2021 మార్చిలో క్యాషియర్‌గా పనిచేసిన వాజిద్ అలీని సస్పెండ్ చేస్తూ బుధవారం సఘం సభ్యులు తీర్మానం చేశారు. ఎరువుల సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న బత్తిని ఖన్నయ్య తాత్కాలిక సీఈఓగా నియమించారు. చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై విచారణ అనంతరం, డబ్బు రికవరీ చేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు తాళ్లూరి ప్రసాద్, బజ్జూరి సత్యనారాయణరెడ్డి, మద్ది సుదర్శన్‌రెడ్డి, అనంతు ప్రమీల శ్రీనివాస్, నూనావత్ సోక్లా మరియమ్మ, పాయిలి, కృష్ణయ్య, దొంగరి గోపాల, సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గొంతుకోసి యువకుడి దారుణ హత్య



కిరణ్‌కుమార్ (ఫైల్)

తిరుమలగిరి (నాగారం), సెప్టెంబర్ 11: నాగారం మండలం డి.కొత్తపల్లిలో బుధవారం ఓ యువకుడిని గొంతు కోసి దారణంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి మున్సిపాలిటీకి చెందిన వనగండ్ల కిరణ్ కుమార్ (27) కార్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ శివారు సూర్యాపేట –జనగాం జాతీయ రహదారి పక్కన ఉన్న ఎస్సారెస్పీ ప్రధాన కాల్వ వద్ద కత్తితో గొంతు కోసి హత్య చేశారు. బుధవారం ఉదయం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి అన్న సాయిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా తిరుమలగిరికి చెందిన పత్తేపురం విజయ్ పాత గొడవలు మనసులో పెట్టుకొని హత్య చేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి సోదరుడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కాసర్లపహాడ్‌లో నిర్మించాలని వినతి

అర్వపల్లి, సెప్టెంబర్ 11 : ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మండలంలోని కాసర్లపహాడ్ గ్రామంలో నిర్మించాలని కోరుతూ ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతమ్‌కు బుధవారం నివితి పత్రం అందించారు. అదే విధంగా ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలకు పక్కా భవనం నిర్మించాలని కోరినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్, వెంకటేశ్, రామాంజనేయులు, రమేశ్ ఉన్నారు